VICTORY

విక్టరీ

# చీకటి కత్తులు

## (The Swords of Darkness)



By a 14yr old
**Swarnim**

అనువాదం :
డాక్టర్ వైయన్నార్

# చీకటి కత్తులు

## (The Swords of Darkness)

మూలం : **స్వర్ణిం**

అనువాదం : **డాక్టర్ వైయన్నార్**


**విక్టరీ పబ్లిషర్స్**

డోర్. నెం. 30-17-3ఎ, వారణాశివారి వీధి, సీతారాంపురం,

విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.

VICTORY

# చీకటి కత్తులు

*Adapted :*


**Dr. Y. NARAYANA RAO,**

Dr.No. 8-202, Ravinagar,
Nayuduthota,
VISAKHAPATNAM - 530 047
Ph : 0891 2522870



©Ln. **I. Ramakumar,** PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.



ప్రథమ ముద్రణ - 2015

వెల. రూ. **80-00**


**సోల్ డిస్ట్రిబ్యూటర్స్ - ఆంధ్రప్రదేశ్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3A, వారణాశివారి వీధి,
సీతారాంపురం, విజయవాడ - 2.
ఫోన్ : **0866 - 2444156**

❖ ❖ ❖

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ-520 003.
ఫోన్ : **(0866) 2570192, 2570309**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్ - తెలంగాణ**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మి నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు-500027.
ఫోన్ : **(040) 65528228, 24653879**
(ఫాక్స్) **24745257,** సెల్ : **9346771314**

❖ ❖ ❖

**దుర్గా బుక్ డిస్ట్రిబ్యూటర్స్**
# 4-5-172, మొదటి అంతస్తు,
గోఖుల్ టవర్స్, గోఖుల్ చాట్ వెనుక,
హస్మత్‌గంజ్, కోటి,
హైదరాబాద్ - 500 095
ఫోన్ : **(040) 24752801, 64542801**

*Also available at*
**www.newshunt.com, www.kinige.com, www. rockstand.in**

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపులలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచిలలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరి ముద్రణలో సరిచేయగలం. ఏ విషయమైన **ramakumarimmadisetty @yahoo.com** మెయిల్‌కు తెలియ జేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 32987503888 విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.


***Published by :*** **విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ**



**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**

## ఎవరి కోసం ?

ఈ పుస్తకం పుస్తకాల పురుగులనబడే మనుష్యుల కోసం.

పుస్తకంలో లీనమైపోయి అన్నీ మఱచి ఆ కాలంలోకి
వెళ్ళిపోగలిగిన పాఠకుల కోసం.

చదవడానికే పుస్తకమూ దొరక్కపోతే బతకలేని వారికోసం.

– స్వర్ణిం,
డాక్టర్ వైయన్నార్

# వి ష య సూ చి క


| | | | |
|---|---|---|---|
| 1. | పరిచయం | ..... | 7 |
| 2. | చివరి పరీక్ష | ..... | 11 |
| 3. | వార్షిక ఫలితాలు | ..... | 14 |
| 4. | నా పుట్టిన్రోజు పండుగ | ..... | 18 |
| 5. | లేఖ | ..... | 22 |
| 6. | శక్తుల సాధన-ప్రాప్తి | ..... | 28 |
| 7. | ఆగంతుకుడు | ..... | 32 |
| 8. | కొత్త ఆయుధాలు | ..... | 39 |
| 9. | ఎల్వెన్ స్వయిర్ | ..... | 44 |
| 10. | చివరి నిముషపు పనులు | ..... | 49 |
| 11. | వింత ద్వీపం | ..... | 52 |
| 12. | దానవుడైన మానవుడు | ..... | 57 |
| 13. | అజగాద్ ఆగమనం | ..... | 62 |
| 14. | అందివచ్చిన శక్తులు | ..... | 67 |
| 15. | క్రితో సైన్యం | ..... | 72 |
| 16. | ద్రోహి | ..... | 77 |
| 17. | యంత్ర పునరాగమనం | ..... | 82 |
| 18. | అగ్గిటార్నడో | ..... | 91 |
| 19. | నిజమైన శక్తి | ..... | 93 |
| 20. | కనబడిన సర్వనాశనం | ..... | 97 |
| 21. | కనుగొనడం - మరింతగా | ..... | 100 |
| 22. | అంతానికి మొదలు | ..... | 102 |


★★★

## 1st Part

## Appearance of the

# KRITO

తొలిభాగం

# క్రతు దర్శనం

## కనబడి కలబడిన క్రీతో

# కథా కాలం

చాలా చాలా కాలం క్రిందట ఇప్పటి మానవ జాతి ఇంకా పుట్టలేదు. సరీసృపాలు (డైనోసర్స్) వుండేవి కదా (అదే సుమారు రెండు కోట్ల ముప్పది లక్షల సంవత్సరాల క్రితం)! వాటికన్న ముందు కూడా మానవజాతి వుండేది. ఇది అప్పటి కథ. అప్పటికే మంచిచెడుల నిష్పత్తి సమానంగాలేదు. మానవులకు అతీత శక్తులుండేవి. అప్పటి కాలంలో ఒక బాలకుడుండేవాడు. అతని పుట్టిన రోజు 23, జూన్. సంవత్సరం తెలియరాలేదు. ఇది ఆ బాలుని కథ. అతడు పన్నెండేళ్ల వయసును దాటుతుండగా ఈ కథ మొదలవుతుంది.

అతని పేరు **ఇకిరోఉమత్సుకీ.**

## అధ్యాయం - 1

# పరిచయం

మా దీవి పేరు జీవ ద్వీపం (స్పిరిట్ఐలండ్). ఆకాశమక్కడ తన సహజ నీలపు రంగులో మెరుస్తుంటుంది. ఎక్కడా మరో రంగు కాని తెలిమబ్బుతునుకలుగాని సామాన్యంగా కనబడవు. నేలంతా ఎక్కడ చూసినా ఏ చక్రవర్తి కోసమో ఆకుపచ్చ తివాసీ పరిచినట్లుంటుంది. పర్వతాలూ, నదులూ, సరస్సులూ మా ద్వీపంలో పయనిస్తున్న కొద్దీ కనిపిస్తూనే వుంటాయి. ఎనభైకోట్ల జనాభాతో వేల సంఖ్యలో సుందర నగరాలతో అలరాలే అందమైన ద్వీపం జీవద్వీపం. ఈ ద్వీపానికి ముఖ్యపట్టణం పేరు సెరాన్. అదే మావూరు కూడా.

మా ఇంట్లో మేమైదుగురముంటాం. అందరికన్నా చిన్నది మా చెల్లి అయామీ. దానికెనిమిదేళ్ళు. మా ఇద్దరికీ మధ్య నా ఇద్దరు తమ్ముళ్ళున్నారు. వారి పేళ్ళు అకిరో, మొటయామి. ఇద్దరూ పదేళ్ళ కిందట ఒకే నిముషం తేడాలో పుట్టారు కానీ కవలలు కారు. రూపంలో గానీ మరెక్కడగానీ పోలికలులేవు. ఒకే ఒక్క విషయంలో తప్ప. ఇద్దరూ గూండాలే. ఇద్దరూ తమదికానిది తమదే అనుకుంటూ దానికోసం కొట్టుకుంటూనే వుంటారు. ఇద్దరూ ఒక అల్లరి మూకలోనే సభ్యులు. దానికి ఊరివారిచ్చిన, తరువాత ప్రముఖమైన పేరు 'ది కనార్డ్స్' అకిరోగాడూనూ, అలాటి పోకిరీయే కర్జన్ అనే వాడూనూ దానికి నాయకులు కాగా ఉపనాయకుడు మా మొటయామి.

మా పేర్లు మా వూరివాళ్ళు సామాన్యంగా పిల్లలకి పెట్టుకొనే వాటితో పోలిస్తే కొత్తగా, వింతగా వుంటాయి. అందుచేత సంస్కృతీ, భాషా అన్నీ ఒకలాగే వున్నా పేర్లు

అదోలా వుండడంతో కొందరు మమ్మల్ని వెటకారం చేస్తుంటారు. నాకు వాళ్ళ మీద చాలా కోపం వస్తుంది. ఈ బుద్ధిలేని వాళ్ళకి, ఒక మనిషి పేరు ఆ మనిషి అంగీకారంతో పెట్టబడదనీ, అది వారి తల్లిదండ్రుల జన్మహక్కనీ, తెలియకుండావుండదు కదా! అయినా మమ్మల్ని అంటారేం. మా తల్లిదండ్రుల మీద నాకు ఈ విషయంలో కోపం వస్తుంటుంది.

ఇక మా కుటుంబంలో అయిదవవాడు పెద్దాయన లారీ, మాపెద్ద దిక్కు.అతనికి ఈ ప్రపంచంలోని ప్రతి వస్తువుపైనా, విషయంపట్లా స్పష్టమైన అవగాహనవుండేది. ఆయనకి తెలియనిది లేదని మా ఉద్దేశ్యం. యుద్ధ విద్యలలో మెలకువలు, నేర్పు, ప్రత్యేకమైన ఎన్నో ప్రయోగాలూ – వీటన్నిటిలో ఆయన దిట్ట. అంతేకాక మా లారీకి ఎక్కడెక్కడి, ఎప్పటెప్పటి రహస్యాలో తెలుసు. మా ఊరిలోని పరమవృద్ధులకి కూడా తెలియని ఎన్నో విషయాలు మా పెద్దాయనకి తెలుసు. మాకాయన అన్ని రంగాల్లోనూ సాయపడు తుంటాడు. మాకు భోజనాన్ని తయారుచేయడం గిన్నెలు తోమడం కూడా లారీయే చేస్తాడు. నాకే మాత్రమూ కొరుకుపడని విషయం ఆయన స్పీడు. అదొక విద్యుత్ వేగం. ఆ వేగం ఒక ఇంద్రజాలం లాగుంటుంది. మేమెంత అడిగినా అతడది మ్యాజిక్ కాదనీ తన నేర్పూ, అనుభవాల కలయిక మాత్రమేననీ తేల్చిపడేస్తాడు.

ఇక నాతమ్ముడు అకిరోఎన్నో పనులనెంతో నేర్పుగా చేయగలడు. నా మరో తమ్ముడు మొటయామి ఏ పని నీ ఏనాడూ సక్రమంగా ఇంతవఱకైతే చేయలేదు. వాడికి రాదో, చెయ్యడో తెలియదు. వీరందరినీ చూసుకోవలసిన బాధ్యత నాదే. మా అమ్మానాన్నా యుద్ధాని కెళ్ళారట. మాకు వారిని చూసినట్లు గుర్తులేదు. అలాగే మా సమీపబంధువులను కూడా మేమేనాడూ చూడలేదు. నిజానికి వీరంతా ఈలోకంలో వున్నారో లేరో కూడా తెలీదు.

మాకొక మాస్టారున్నారు. ఆయన్ని ఆ ప్రాంతపు 'గిల్డ్‌మాస్టర్' అనేవారు. ఆయన మా ఇంటికి వచ్చి మాకందరికీ రకరకాల యుద్ధవిద్యలను నేర్పేవారు. ఆయన పేరు నాకు తెలీదు అడిగితే సమయం వచ్చినపుడు నీకే తెలుస్తుందిలే అన్నారు. ఇతని పిచ్చేగానీ, పేరు చెప్పినందువల్ల నష్టమే మంటుంది? అయినా ఎదుటివాడు అడిగినప్పటికంటే నీ పేరు చెప్పడానికి మంచి సమయమేముంటుంది? ఏమిటో!

మా అమ్మనాన్నలగూర్చిన నిజం నాకొక్కడికే తెలుసేమో! మావూరి వాళ్ళంతా వారు యాత్రికులనీ, సముద్రాలపై, మహాసముద్రాలపై యానం చేస్తుంటారనీ అందువల్లనే మేము బాగా ధనికులమైనామనీ చెప్పుకుంటుంటారు. వారిలో చాలమందికి సముద్ర

యానాన్ని తలచుకుందికే భయం. ఈ ప్రపంచంలోని ఏ ప్రదేశమూ కూడా నీ జన్మభూమి కంటెగానీ సొంత ఇల్లంతగానీ క్షేమకరంకాదు. గృహమే కదా స్వర్గసీమ – అంటారు.

మా ఇల్లు చాలా పెద్దది. ఇంత పెద్దింటిని నేను మరెక్కడా చూడలేదు. మా భవనంలో కనీసం నలభైగదులుంటాయి. స్నానగదులతో సహా అన్నీ పెద్దవే. కత్తియుద్ధానికీ, బాణ విద్యాభ్యాసానికీ వేరే వేరే గదులున్నాయి. ఇవికాక లారీకీ మాస్టారికీ అతిథులకీ వేర్పాటుగా, మా భవనం లోపలనుండి చేరుకొనేలాగా ఇళ్ళున్నాయి. మా భవనసముదాయం యాభై ఎకరాల్లో వుంది, తోటలూ, ఉద్యానాలూ, పెరడూ, మాస్టారిప్రత్యేక శిక్షణ మైదానంలతో కలిపి.

మా ఇంట్లోనే ఒక పురాతనమైన యుద్ధ వస్తుశాల కూడా వుంది. అందులో ప్రాచీనకాలం నాటి మహావీరుల సమాచారమంతా వుంటుంది. వారి యుద్ధరీతులు కూడా చెక్కబడి, గీయబడివుంటాయి. కత్తియుద్ధం, అదెలాగోగాని, నాకు పుట్టుకతోనే అబ్బినట్లుంది. ప్రజల్లో, నన్నుమించిన కత్తియుద్ధమేటి హస్తలాఘవంలోగాని, మెలకువల్లో గాని, చమత్కారంలోగాని, పట్టుకొని తిప్పడంలోగాని, (మాస్టారుతప్ప) మా ద్వీపంలోనే లేడని ఒక ప్రచారముంది. అందుకే నన్నంతా కత్తిగాడని పిలుస్తూ ఏడిపిస్తుంటూరు.

మా చెల్లి అయామి, ఎనిమిదేళ్ళ రణపెంకి, రాక్షసిపెంకి. అప్పుడే అది బాణవిద్యలో ఆరితేరిపోయింది. మా ప్రాంతంలోని గొప్ప గొప్ప విలుకాళ్ళంతా దానిని పందేనికి పిలిచి ఓడిపోయారు.

అకిరో, మొటయామిలు నా తరువాత నా అంత ఖడ్గ విద్యావిశారదులుగా కీర్తింప బడ్డారు. ఒక్క నేను తప్ప వారినెవరూ ఆ విద్యలో తట్టుకోలేరు. అయితే నాకు మాత్రం మా మాస్టారే అన్ని విద్యలలోనూ మాకన్న ఆరితేరియున్నారనిపిస్తుంది. ఆయన సంపూర్ణ విద్యను ప్రయోగించడం మేమెపుడూ చూడలేదు.

అకిరోగాడు దొంగయుద్ధం, మాయపోరు బాగాచేస్తాడు. వాడి దగ్గర చాలా ట్రిక్కులున్నాయి. కాంబో (జంటకత్తులవిన్యాసం)లో గట్టివారిని కూడా చిన్న చిన్న కత్తుల కదలికలతో ట్రాప్ చేసి ఓడించగలడు. మొటయామిలో ఇంత నేర్పరితనం లేకున్నా వాడు మహాబలశాలి. వాడితో పోటీపడడాని కెంతటి ఖడ్గ విద్యాప్రవీణులు వచ్చినా పోటీ మొదలైన పదినిముషాలలోనే వాళ్ళ కత్తులు విరిగిపోయేవి. ఓటమినంగీకరించక తప్పేది కాదు. నిజానికి మాలో ఒళ్ళు బాగా కొవ్వెక్కిన వాడూ, పరమబద్ధకస్తుడూ కొత్త విద్యలు నేర్వాలనే తపన లేనివాడు మొటయామియే. పిరికితనం ఎప్పుడైనా మా భవనంలో కనిపించిందంటే అది మొటయామి దగ్గరే.

అయామి పెంకి పిల్లయినా దానికి మంచి హృదయముంది. ఏ మాత్రమూ స్వార్థం లేకుండా ఇతరులకు సాయం చేస్తుంది. యుద్ధంలో మాత్రం స్వీయరక్షణను నిర్లక్ష్యం చెయ్యదు. ఎవరినీ గెలవనివ్వదు.

ఆ శనివారం నా పుట్టినరోజు. దానికొక పండగలాగ నావాళ్ళు అంత బాగా చేస్తారని నేననుకోలేదు. మావూళ్ళో వార్షిక యుద్ధ క్రీడల పోటీలు జరుగుతాయి. వాటి ముగింపు తరువాత రెండు రోజులకొస్తుంది నా పుట్టినరోజు. ఎప్పటి నుండో, మా నాన్న పుట్టక ముందు నుండే ఈ పోటీలు జరుగుతున్నాయి. ఎన్నో అంశాలుంటాయి. వాటిలో కత్తియుద్ధం కూడా వుంటుంది. పదహారేళ్ళలోపు పిల్లల కత్తియుద్ధంలో గత రెండేళ్ళుగా నేనే గెలుస్తున్నాను. అంతకు ముందు మాచేతికి కత్తులిచ్చేవారుకారు. కఱ్ఱలనే కత్తులుగా చెక్కి మాకిచ్చేవారు. పదకొండేళ్ళ వయసు దాటాకనే కత్తిని చేత బట్టవచ్చు. నా తరువాత కర్జన్‌కీ అతని తరువాత అకిరో మొటయామిలకీ కఱ్ఱయుద్ధంలో విజయం లభించింది.

మరొక ప్రమాదకరమైన పోటీ తోడేళ్ళను చంపడం. ఒక పెద్దబోనులో పోటీదారుని కెన్నేళ్ళో అన్ని తోడేళ్ళనూ, ఆ పోటిదారుని వదిలేస్తారు. నేను ఈ పోటీలో గెలిచానుగానీ ఇంచు మించు ప్రాణాలు పోగొట్టుకున్నాను. నా చేతిలో కత్తివున్నంత కాలం నన్నీ భూమి మీది ఏ శక్తీ ఏమీ చెయ్యలేదనే ఆత్మవిశ్వాసంతోనే బోనులో కెళ్ళాను. కాని నా కెందుకో నా వయసు పదకొండేళ్ళనే ఆలోచనే బుఱ్ఱని పట్టేసింది. పదకొండు తోడేళ్ళనే దృష్టిలో పెట్టుకొని వాటన్నిటినీ చంపేసి అయిపోయిందనుకున్నాను. కానీ అప్పటికి నా వయసు 12. బోనులో పన్నెండవతోడేలు కూడా వుంది. అది నా పైకి వెనుకనుండి దాడిచేసింది. అప్పుడు నాకు విషయం గుర్తుకొచ్చి, కత్తిని వలయాకారంలో తిప్పి దానిని కూడా చంపేశాను. అయినా నాకూ గట్టి దెబ్బలేతగిలాయి. ఆ రోజంతా మరి పక్క దిగలేదు. దానివల్ల మరునాటి రాత పరీక్షకు సరిగ్గా సిద్ధం కాలేకపోయాను. అదే చివరి పరీక్ష.

కర్జన్ నిజంగా ఈ తోడేలు వేటలో దిట్ట. కత్తియుద్ధంలో కొన్ని ప్రత్యేకమైన కదలికలను వాటిపై వాడుతూ వందతోడేళ్ళనైనా అలసిపోకుండా తనకు చెమటైనా పట్టకుండా చంపగలడు. అయితే ఆ ట్రిక్కులు నాలుగుకాళ్ళ జంతువులమీదనే పనిచేస్తాయి. కర్జన్ మాతో కూడా బ్రహ్మాండంగా పోటీపడగలడు గానీ అవే కదలికలను మాపై కూడా వాడి, అవిపని చేయక, నాతోనూ, అకిరోతోనూ పోటీలో ఓడిపోయాడు.

★★★

అధ్యాయం - 2

# చివరి పరీక్ష

చివరిదైన రాత పరీక్షకు గదిలో కూర్చుని గట్టిగా పశ్చాత్తాపపడ్డాను. ఈ రాత పరీక్షకు సిద్ధం కావడానికి ఒక నెలటైమివ్వబడింది. అయినా ఇతరత్ర బిజీ అయిపోయి నేనా గడువు నంతటినీ, కనీసం కొంతైనా వాడు కోకుండా దండగ పెట్టేశాను. అప్పుడు చదవలేదు. ఇప్పుడు రాయాలి. ఎలా? నా మిత్రుడు జాకబ్ కనబడలేదు. అతనిని చూస్తే కొంత ధైర్యం వచ్చేది. అన్ని ఆశలూ ఆవిరైపోతుండగా మా మాస్టారు ఒక పర్యవేక్షకునితో బాటులోనికి వచ్చి ఇలా గట్టిగా వివరించారు.

'నిశ్శబ్దం! ఈయన నేటి మీ పరీక్షకి ఇన్విజిలేటర్ గారు. ఈ ఏడాదికి చివరిదైన దీనికి ప్రశ్నా పత్రాలు తయారు చేసింది కూడా ఈయనే. పరీక్షకు సంబంధించిన అన్ని విషయాల్లోనూ ఆయన చాలా నిక్కచ్చిగా వుంటారు. మోసగాళ్ళెవరూ ఆయన చురుకైన దృష్టి నుండి తప్పించుకోలేరు. కాబట్టి జాగ్రత్తగా, బుద్ధిగా ఎవరి పరీక్ష వారు రాసుకోండి'

అక్కడ ఆరు వందల మంది పిల్లలం వున్నాం. అయినా ఇన్విజిలేటరు ప్రతి క్షణం నా కన్నులలోకే సూటిగా చూస్తున్నట్లనిపించింది. అందరికీ అలాటి ఫీలింగే వచ్చిందట. పైగా అతడు నా వైపు తన ఆజన్మ శత్రువుని చూస్తున్నట్లు చూశాడు. అనుమానం, కోపం కొట్టొచ్చినట్టు కనిపించాయి అతని కన్నుల్లో. పేపరు కూడా నేను తప్పనిసరిగా నష్టపోయేలాగే సెట్‌చేసి వుంటాడు. సడన్‌గా ఆయన మాట్లాడాడు, ఇలా : స్టూడెంట్స్ ఎవరు ఏ మాత్రం చీట్ చెయ్యడానికి ప్రయత్నించినా వారు వెంటనే అనర్హత వేటుకి బలైపోతారు. ఆలోచన, విచారణ – అలాటివేమీ వుండవు. మరోపదినిముషాల్లో పరీక్ష ప్రారంభమవుతుంది. మీలో కష్టపడి, ఇష్టపడి చదివినవారే పాసవుతారు. మీరు ఆరు

వందలమంది వున్నారు కదా ఇంతమందిలో ఏమైనా చేయవచ్చుననే పిచ్చి పిచ్చి ఆశలు పెట్టుకోకండి. మరొక్క మాట! కాపీ కొట్టిన వానితో బాటు వాడికి సహకరించినవాడు కూడ డిబార్ అయిపోతాడు. జాగ్రత్త!

ప్రశ్నాపత్రం నా బల్ల మీదికొచ్చింది. నేను దాన్ని పూర్తిగా చదివాను. మళ్ళా చదవబోతుంటే నా పక్కకి వచ్చి నిలబడ్డ పర్యవేక్షకుడు నాతో 'నువ్వుయుద్ధ క్రీడల్లో చాలా గొప్పగా గెలిచి నిలిచావు ఇకిరో! కాని రాత పరీక్షలో నీ ముఖంలో నా కంత కళకనబడటం లేదు. నువ్విందులో గట్టెక్కడం కష్టమే' అన్నాడు. ఆ అనే పద్ధతి చూస్తే ఈయన నా ప్రధాన శత్రువులా కనిపించాడు.

ఒక వెటకారపు నవ్వును పెదవులపై అలవోకగా మెరిపించి అతడు పోగానే నేను పేపర్‌లోని మొదటిప్రశ్నను చూశాను. అది ఆల్‌జీబ్రా. ఇలా వుంది. $f\ p(x) = 9x2 + p^{-} \sqrt{x} 2 + 2$ అనే ఫంక్షన్నివ్వబడితే k అనే లైను 2,5 వంపుతో fp ని A లో, xA = -1 తో అనుకుంటే k యొక్క ఫంక్షన్ ని కనుగొనుము. నాకేమీ అర్థం కాక వదిలేశాను. తరువాతి ప్రశ్నకూడా మొదటి ప్రశ్నలోని k పై ఆధారపడి హెలియం, నైట్రొజన్, ఆక్సిజన్‌లనిష్పత్తిని కనుగొనమనివుంది. ఇదీ నాకు గుర్తు రాలేదు. ఒక మారైనా చదివితే కదా! చుట్టూ చూశాను. వెంటనే పరీక్షకుడి గొంతు కటువుగా వినిపించింది. కళ్ళను మరీ ఎక్కువగా తిప్పకు ఇకిరో! నొప్పెడతాయి – అని. నాకు కోపం వచ్చింది. ఏం చేయగలను? ముఖం పేపరు వెనుక దాచుకున్నాను.

హు! వచ్చే పరీక్షకి బ్రహ్మాండంగా చదివేసి ఈ అహంకారికి నేను అనగా ఇకిరో ఉమత్సుకీ అంటే ఏమిటో తెలిసేలా చేస్తాను. ఈ పేజీ నంతటినీ వదిలేసి తరువాతి పుటలోకి పోయాను. అది చరిత్ర.

వేలస్ హాంబ్లింగ్‌టన్ ఎవరు? అతడు జుబెద్ మిల్‌మన్‌ని ఎందుకు చంపేశాడు.? ఇదీ ప్రశ్న.

మాకు చరిత్రలో సామాన్యంగా చరిత్రలో మహావీరులగురించే చెప్పేవారు. వారు శత్రు సంహారకులు కదా! కాబట్టి 'అతడొక మహాయుద్ధవీరుడు. ఇతడు శత్రువు కాబట్టి చంపేశాడు.' అని రాసేశాను. చరిత్ర అంతా ఇలాగే ఊహించి రాసి పడేశాను.

తరువాత సబ్జక్టు అవసర పరిస్థితులు – వాడవలసిన తర్కం (లాజిక్) ఇందులో వాళ్ళే ఒక భయంకర పరిస్థితి నిచ్చి ఎలా తప్పించుకోవచ్చు. ఎన్ని మార్గాలున్నాయి,

నువ్వయితే ఏం చేస్తావు? అని అడుగుతారు. ఇది నాకు కొట్టిన పిండి. మొత్తం పేపర్లో అరవైశాతం ఈ లాజిక్ ప్రశ్నలే. ఇందులో నన్ను కొట్టేవాడులేడు. వంచిన తల ఎత్తకుండా బ్రహ్మాండంగా రాసేశాను. రెండు గంటల పాటు అలా రాస్తునే వున్నాను. నేను తప్పకుండా ఈ పరీక్షలో గెలుస్తాను. మిగతా పేపరును చదవనైనా చదవకుండా వదిలేసి బల్లపై తల పెట్టి కళ్ళు మూసుకున్నాను.

సడన్‌గా చివరి గంట మోగింది. రాస్తున్న వారంతా ఉలిక్కిపడి మరింత రాసేస్తున్నారు, నేనుతప్ప. ఇన్విజిలేటరు గట్టిగా కేకేశాడు 'రాయడం ఆపండి. ఇక ఒక్క అక్షరం వ్రాసినా అనర్హత వేటు పడుతుంది' అంతా ఆపేసినా ఓ ఇరవై మంది టెన్షన్లో పడి వినిపించుకోక ఏదో రాసేస్తూ అనర్హులైపోయారు. పేపర్లను చాల వేగంగా, హుందాగా తీసుకున్నాడు. పర్యవేక్షకుడు. తరువాత మేమంతా రకరకాలుగా నిట్టూరుస్తూ బయటపడ్డాం.

★★★

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Chikati+Kattulu**

* * *